19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 02 జులై 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 1:** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని జూలై 1వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్పీ మాట్లాడుతూ సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



- రానున్న వర్షాల దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలి
- రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు ఉండాలి
- శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారిపై రౌడీషీట్స్ ఓపెన్ చేయాలి
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 1:** సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని, సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు చేధించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడం ద్వార కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందిఅన్నారు. -2లో



### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను

## పనుల వేగవంతంలో ప్రోత్సహించాలి

### -జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 1:** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ సత్యప్రసాద్ సంబధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయో తెలుసుకొని లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్ధిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ లబ్ధిదారులను ఆరా -2లో

### అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వైద్యుల, చార్టెడ్ అకౌంటెంట్స్

## దినోత్సవ వేడుకలు





**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూలై 01 :** వైద్య వృత్తి ఆదర్శనీయమైనదని మరియు మానవజాతికి ఒక గొప్ప వరం లాంటిది అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో,& అల్ఫోర్స్ గర్ల్స్ హై స్కూల్ లో వేడుకగా నిర్వహించినటువంటి డాక్టర్స్ డే, చాంటెడ్ అకౌంటెంట్స్ డే ఉత్సవా లకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. బీసీ రాయి జయంతిని పురస్కరించుకుని భారత దేశవ్యాప్తంగా డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని మరియు వారు చేసిన సేవలకు భారతదేశ ప్రభుత్వం గుర్తించి వారి పేరిట ఈ వేడుకలను నిర్వహించడం ద్వారా వైద్య వృత్తిని సమాజంలో గుర్తించబడినదని తెలిపారు. వైద్యులు అన్ని వేళల్లో సేవలు అందిస్తూ కుటుంబాలను సైతం లెక్కచేయకుండా అంకితభావంతో మానవజాతికి వారు చేసేటువంటి సేవలు ఎనలేనివని, ప్రశంసనీయమైనవని కొనియాడారు. ప్రస్తుత ప్రపంచంలో మానవాళికి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడమే లక్ష్యంగా వైద్యులు కృషి చేస్తున్నారని ముఖ్యంగా పౌష్టికా -2లో

## తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి రామ్ చంద్రరావు నామినేషన్

**-ఇందూరి సత్యం ఘన సన్మానం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై,01 :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి యస్. రామ్ చంద్రరావు ఏకగ్రీవంగా బిజెపి పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకున్న సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇందూరి సత్యం ఆయనను ఘనంగా సన్మానించారు. పూల దండలు వేసి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఇందూరి సత్యం మాట్లాడుతూ, రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ రామ్ చంద్రరావు నాయకత్వంలో అత్యుత్తమ విజయాన్ని సాధించబో తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఆయన నాయకత్వం బలంగా ఉండటంతో పార్టీకి నూతన ఉత్సాహం, దిశానిర్దేశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన దేవస్థానం కమిటీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 1 :** దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పక్షాన టిటిడి ఓల్డ్ ధర్మశాలలోని ఖాళీ స్థలంలో సుమారు 100 వివిధ రకాల మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ సూపరింటెండెంట్ కిరణ్ ధర్మకర్తల మండలి సభ్యులు ఎదులా పురం మహేందర్,బాదినేని వెంకటేష్, గుడ్ల రవీందర్,రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్ ,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొట్టి భయబ్రాంతులకు గురి చేసిన వ్యక్తి పై కేసు నమోదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 01 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వాగుమడి వెంకట లక్ష్మీ తన ఇంట్లో పిల్లలతో నిద్రిస్తున్న సమయంలో వరంగల్ కు చెందిన సుకోగా పెట్టం వెంకటేష్ అనే వ్యక్తి బోలోరే వాహనంతో ఇంటి ముందు ఉన్న చెట్టును డి కొట్టి తమను తీవ్ర భయాందోళనకు గురి చేశాడని వెంకటలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కె.రాహుల్ రెడ్డి తెలిపారు.తన ఇంట్లో పిల్లలతో కలిసి నిద్రిస్తుండగా బొలెరో వాహనాన్ని అతి వేగంగా,అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి తమ ఇంటి ముందున్న చెట్టును డి కొట్టి తమను బయ బ్రాంతులకు గురి చేశాడని వెంకటలక్ష్మీ చేసిన ఫిర్యాదు మేరకు సుకోగా పెట్టం వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**
నేరాలను నియంత్రణ లో సీసీ కెమెరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజూ చెక్ చేసుకోవాలని, పనిచేయని సీసీ కెమెరాల గుర్తించి రిపేర్ చేయించాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని,పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన విగ్రహా తయారీ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండ చూడాలని, విగ్రహాలు తయారు చేసే క్రమంలో లేదా వాటిని తరలించే క్రమంలో జరిగే ప్రమాదాల గురించి తయారీదారులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా సంబంధిత విద్యుత్ శాఖ వారితో సమావేశం చేసుకుంటూ ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ,అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వారే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో, డిఎస్పిలు వెంకటరమణ,రఘు చంధర్, రాముల, మరియు డీసీరఆర్బి, ఎస్బి, ఐటీ కోర్ ,సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు,సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,రవి, సురేష్ , ఎస్ఐలు, డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 1 :** ప్రభుత్వ ఆసుపత్రిలో రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నామని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా ఈ సేవల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, లేబర్ రూమ్, మెడికల్ స్టోర్ పరిశీలించారు. వివిధ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 100 శాతం మహిళలకు వైద్య పరీక్షలు చెయాలని అన్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. గత పది నెలలుగా శు క్రవారం సభ, ఆరోగ్యం మహిళ కార్యక్రమాల ద్వారా ఆరోగ్యశాఖ సేవల ప్రగతిని తెలిపేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు అందుబాటులో ఉంటాయన్న విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేశారు.

**భవిత కేంద్రం సందర్శన**

మానకొండూరులోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులతో ముచ్చటించి వారితో పలు ఆటలు ఆడారు. పెయింటింగ్ పనులను పరిశీలి ంచారు. భవిత కేంద్రానికి ఏవైనా అవస రాలు ఉంటే తమ దృష్టికి తీసుకురా వాలని అధికారులకు సూచించారు. దివ్యాంగుల మనోవికాస అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. అవసరమైన వారందరికీ స్పీచ్ థెరపీ ఇప్పించాలని అన్నారు. అనంతరం భవిత కేంద్రంలో మొక్కలు నాటారు.

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

మానకొండూరులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని, దశలవారీగా సొమ్ము జమ చేయిస్తామని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య, గ్రౌండింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వ్యయం, నిర్మాణం, మెటీరియల్, ఇసుక తదితర వివరాలు ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుక టోకెన్ విధానం ద్వారా ఇస్తున్నామని, సరఫరా లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.

**నర్సరీ సందర్శన**

మానకొండూరులోని మొక్కల పెంపకం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నర్సరీ లో ఉన్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. అందు బాటులో ఉన్న మొక్కల సంఖ్య, రకాలను ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎక్కువగా ఇష్టపడే మొక్కలు, పండ్లు, పూల మొక్కలు పెంచాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మొక్కలు విరివిగా నాటించాలని, వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మండల విద్యాధికారి మధు సూదన్, భవిత కేంద్రం ఇన్స్ట్రక్టర్లు ఉమ, రాంప్రసాద్, కార్యదర్శి రేవంత్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పనుల వేగవంతంలో ప్రోత్సహించాలి

**మొదటి పేజీ తరువాయి...**
తీశారు.నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని,వివిధ దశల వారిగా వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.అనంతరం ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులులను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,డిఆర్డిఓ రఘువరన్,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో మహేశ్వర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వైద్యుల, చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి....** ఆహారం అందించడం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తూ చెరగని ముద్ర వేసుకుంటున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ వైద్య వృత్తిలోని వివిధ విభాగాల విశిష్టతను చాలా చక్కగా వర్ణించి ఆలోచింప చేశారు. ముఖ్యంగా వైద్యులు అందిస్తున్నటువంటి సహాయాలను నృత్యం ద్వారా ప్రదర్శించిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది వైద్య వృత్తికి వన్నెతెస్తున్న వైద్యులకు పూల మొక్కలను అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉచిత పాదరక్షల పంపిణీ



**చురకలు విలేఖరి,పెద్దపల్లి, జులై 01 :** స్థానిక ఇండియన్ మిషన్ సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో గల పేద విద్యార్థులకు శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ సంస్థ ఉచిత పాదరక్షల పంపిణీ చేసింది మంగళవారం ఆ సంస్థ డైరెక్టర్ కమల శివ సాయి నేతృత్వంలో వారి ఉద్యోగం బృందం సుమారు 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు పాదరక్షలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ కమల శివ సాయి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించి విద్యాభివృద్ధికి తోడ్పడడమే శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ సంస్థ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. తమ సంస్థకు వచ్చిన లాభాలలో కొంతమేర సహాయ సహకారాలు పేదవారికి అందించడం జరుగుతుందని సందర్భంగా వివరించారు.శివ సాయి సంస్థకు తమ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాదరక్షల పంపిణీ చేయడం సంతోషదాయకమని పాఠశాల ఉద్యోగ బృందం అయినా రీఛార్డ్ డిక్ శ్రీనివాసరెడ్డిలు కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాదూరి పుష్పకళ,శ్రీమాన్ పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రీఛార్డ్ డిక్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి శ్యామల గ్లోరీ లతోపాటు శివసాయి మార్కెటింగ్ సభ్యులు షేర్ హోల్డర్ శ్రీధర్ బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి లక్ష్మీనారాయణ సరిత కనక లక్ష్మి ప్రవంతి హారతి సప్న జి సరిత లక్ష్మి రాణి తదితరులు పాల్గొన్నారు.

# విలువల వికాసానికి కలం పట్టిన కర్మయోగి దాసు కృష్ణమూర్తి

**-వంద వసంతాలను చూసిన పాత్రికేయ పితామహుడు**
**-జూలై 1, 2025న శత వార్షిక జన్మదిన వేడుకలు జరుపుకున్న సందర్భంగా**



**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టు, కాలమిస్టు... 9440595494**

భారతీయ పాత్రికేయ రంగానికి విశిష్ట దిశ చూపిన అసాధారణ నైతిక వేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి – దాసు కృష్ణమూర్తి. విలువల పత్రికా ధర్మాన్ని జీవన. విజ్ఞానంగా మలుచుకున్న ఈ మహనీయుడు, ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దాపురం సమీప గ్రామంలో వందేళ్ల క్రితం జూలై 1 న జన్మించారు.అక్షరాలపై మక్కువ, విశాల దృష్టి,విలువల పట్ల కట్టుబాటు ఆయన ను యావత్ పాత్రికేయ లోకానికి ఆదర్శప్రాయంగా నిలిపాయి.అధిక చదువు, దీర్ఘ అనుభవం, ప్రగాఢమైన పరిశీలనా శక్తి ఆయనను ఏ రంగంలో నైనా ప్రకాశింప జేశాయి. ఆంధ్రా విశ్వ విద్యాలయంలో ప్రాథమిక విద్య, బొంబాయి విశ్వ విద్యాలయంలో ఎల్.ఎల్.బి., ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో డిప్లొమా సాధించారు. విద్యలో ఆయనకు ఉన్న నిబద్ధత, నైపుణ్యం తరువాత జీవితాన్ని తీర్చిదిద్దిన మూలాధారం.దాసు జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని ఇండియన్ ఎక్స్ ప్రెస్ ఆంగ్ల దినపత్రికలో ప్రధాన ఉప సంపాదకునిగా చేరేముందు అయన "ది సెంటినెల్", "ది డెక్కన్ క్రానికల్", "ది డైలీ న్యూస్"లలో తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ది హిందూలో రిపోర్టర్‌గా, ఎడిటోరియల్ డెస్క్‌లో పనిచేశారు. అనంతరం ఇండియన్ ఎక్స్‌ప్రెస్, టైమ్స్ ఆఫ్ ఇండియా, పాట్రియట్ వంటి ప్రఖ్యాత ఆంగ్ల దినపత్రికల్లో సంపాదకీయ విభాగంలో సేవలందించారు. జాతీయ రేడియో సంస్థ ఆల్ ఇండియా రేడియో లో రాజకీయ వ్యాఖ్యాతగా చేసిన విశ్లేషణలు దేశవ్యాప్తంగా శ్రోతలను చైతన్య.వంతుల్ని చేశాయి.అంతర్జాతీయ స్థాయిలో ఆయన పాత్రికేయ అనుభవం విశేష పీఠాన్ని అధిరోహించింది. అమెరికాలోని వాయిస్ ఆఫ్ అమెరికాలో న్యూస్ ఎడిటర్‌గా పనిచేసిన ఆయన, వాషింగ్టన్ డీసీలో తన విలక్షణమైన విలువాధారిత పాత్రికేయతతో అక్కడి మేధావులను ఆకట్టుకున్నారు. తద్వారా, అంతర్జాతీయ పాత్రికేయ ప్రమాణాలను భారతంలో విలీనం చేసే ప్రయత్నానికి నాయకత్వం వహించారు.జార్జియా స్టేట్ యూనివర్సిటీలో జర్నలిజం అధ్యాపకుని గా పనిచేసి విదేశీయులకు భారత పాత్రికేయ ధోరణులను పరిచయం చేశారు. భారత్. లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఢిల్లీ ఐ ఐ ఎం సి, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పాఠాలు చెబుతూ పత్రికా విద్యార్థుల మనసుల్లో ప్రజ్ఞాన విత్తనాలు నాటారు. ఆయన బోధనలో విలువలు, వాస్తవ ధర్మం,సామాజిక స్పృహ ప్రధానమ య్యాయి.దాసు కేవలం జర్నలిస్టే కాక, కథా రచయితగా, అనువాదకుడిగా తన ముద్ర వేశారు. "1947 సంతోషబాద్ ప్యాసింజర్ అండ్ అదర్ స్టోరీస్", "ది సీసైడ్ బ్రైడ్" వంటి కథా సంకలనాలు ఆంగ్లంలో ఆయన రచనా పటిమను చాటి. చెప్పాయి. తెలుగు మూలాల. నుండి అనువదించిన అనేక కథలు విదేశీయులకు తెలుగు సాహిత్యాన్ని పరిచయం చేశాయి.85 ఏళ్ల వయస్సు లో కూడా కథల సంపుటి రాసి అక్షరాల పట్ల తన ఎనలేని ప్రేమను నిరూపించారు.అత్యంత ప్రాచుర్యం పొందిన గ్రంథాల్లో Journalism in India (1981) పాత్రికేయ విద్యార్థుల కోసం ఒక ముఖ్యమైన పాఠ్యగ్రంథంగా నిలిచింది. Indian Journalism: A Critical Perspective, Ethics in Indian Journalism వంటి రచనల ద్వారా ఆయన పాత్రికేయ నైతికతకు సంబంధించి ప్రామాణిక ఆధారాలను అందించారు. నిష్పాక్షికత, నిబద్ధత, ప్రజల పక్షాన నిలబడే ధైర్యం – ఇవే ఆయన రచనా దిశలు.ఆయన హాస్యం, వ్యంగ్యం,సామాజిక విమర్శ, తాత్వికత తో కూడిన రచనలు పాఠకులను ఆలోచింపజేసేలా ఉండేవి. వృద్ధాప్యం లోనూ రోజూ మూడు గంటల పాటు రచన చేస్తూ, సమకాలీన రాజకీయాలపై పరిశీలన కొనసాగిస్తూ జీవితం చివరి చరమాంకం లోనూ రచనకే అంకిత మయ్యారు. "పత్రికా స్వేచ్ఛ అనేది ప్రభుత్వాన్ని విమర్శించడంలో లేదు – ప్రజల పక్షాన నిలబడటంలో ఉంది" అనే ఆయన ఆత్మవాక్యం, పాత్రికేయ ధర్మానికి మార్గదర్శిగా నిలిచింది.దాసు కృష్ణమూర్తి ఒక జర్నలిస్టు మాత్రమే కాదు. ఆయన ఒక జీవన తాత్వికుడు. ఆలోచనలకు రూపం. విలువల పథంలో నిలిచిన పాత్రికేయ పితామహుడు. నేటి యువ పాత్రికేయులు, రచయితలకు ఆయన జీవితమంతా ఒక పాఠ్య గ్రంథమే.

# ఐసోటీమ్ సేవలు అభినందనీయం

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జూలై 1 :** అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న రోగులకు మానవతా దృక్పథంతో రక్త దానం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ అయిన ఐసో టీం సేవలు అభినందనీయమని, రక్తదానం కోసం దాతలు ముందుకు రావాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నగరంలోని కమాన్ చౌరస్తాలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసోటీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త నమూనా నిర్ధారణ క్యాంపుకు గులాం అహ్మద్ హుస్సేన్ హాజరయ్యారు.గడచిన 20 సంవత్సరాలుగా ప్రజల రక్త నమూనాలను నిర్ధారించి, రక్త పరీక్ష క్యాంపులు నిర్వహిస్తున్న ఐసో టీం వ్యవస్థాపకుడు ఘనశ్యామ్ ఓజా తో పాటు అతడి టీం సభ్యుల అభినందించారు. గడచిన కొద్ది సంవత్సరాలలో ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి వారి ప్రాణాలకు అండగా నిలుస్తున్న ఐసోటీమ్ సేవలు రాబోయే రోజుల్లో మరింత విస్తరించాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి రక్త నమూనా పరీక్షలు నిర్ధారణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసోటీమ్ సభ్యులు ముబశ్శిర్, రేవంత్, యూసుఫ్, ఇంతియాజ్, యునూస్, పలువురు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో జగిత్యాలలో రక్తదానం చేసిన షేర్ నర్సారెడ్డి




**చురకలు విలేఖరి,జగిత్యాల, జూలై 01 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న జగిత్యాలకు చెందిన సత్యనారాయణ అనే వృద్ధ పేషెంట్ కు మంగళవారంనాడు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి రక్తదానం చేసి ఆదుకున్నారు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ అనే వృద్ధ పేషెంట్ కు అత్యవసరంగా రక్తం ఎక్కించాల్సి ఉందని డాక్టర్లు చెప్పడంతో ఇట్టి విషయాన్ని పేషెంట్ బంధువుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పేషెంటు బంధువులతో పాటు పలువురు అభినందించారు.

## ఐఎంఏ జాతీయ కమిటీ సభ్యులు గంగసాగర్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (01) :** అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల సీనియర్ ఆర్ఎంపి పి.ఎం.పిలు పెంట లింబద్రి, దాసరి గంగనర్సయ్యలు మంగళవారం పట్టణ ప్రముఖ ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ సభ్యులు ఐఎంఏ మెట్ పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ను కలిసి శాలువతో సన్మానించి, పలు గ్రంధలతో అందచేసి సన్మానం చేశారు.

## టీయుడబ్ల్యూజె ఐజేయు కార్యవర్గం ఏర్పాటు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం టీయుడబ్ల్యూజె ఐజేయు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. మెట్ పల్లి టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షునిగా లోక రమణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా నేమూరి ఏసురత్నం,కోశాధికారిగా పసునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కల్లెడ వినోద్, సాల్వాల ప్రవీణ్, శ్రీపాద లింబాద్రి, గుమ్మడి లక్ష్మీ నర్సయ్య గౌడ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

**-జూలై 4న ఖర్గే హైదరాబాద్ సభ - కోరుట్ల నుంచి భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై,01 :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఈవీఎం గార్డెన్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరి వెంకటి, ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు వేడుమ బొజ్జ మదన్మోహన్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కను శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడిన నర్సింగరావు ఈ నెల జూలై 4వ తేదీన హైదరాబాద్లో నిర్వహించనున్న భారీ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరుకానున్నారనీ, ఈ కార్యక్రమాన్ని ఘనవంతం చేయడంలో కోరుట్ల నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, ఇతర పార్లమెంటు స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నర్సింగరావు పిలుపు ఇచ్చారు:**

నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ నుండి విశేష సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ సభకు హాజరై ఖర్గే సభను ఘనంగా విజయవంతం చేయాలి. ఇది పార్టీ బలాన్ని చాటిచెప్పే సమయం అని చెప్పారు.

# ఉర్దూగర్ నిర్మాణానికి నిధుల మంజూరికి వినతి పత్రం

**-అందజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 01 :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారిగా కోరుట్ల పట్టణాన్ని సందర్శించిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో మంత్రి కి పూలదండలు, శాలువా, బొకేతో ఘనంగా సన్మానం చేశామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి హిందూ-ముస్లిం సామరస్యాన్ని పరిరక్షిస్తూ, కుల మతాలకు అతీతంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, నిరుద్యోగిత నిర్మూలనకు దిశానిర్దేశక చర్యలు తీసుకుంటోందని కొనియాడారు. కోరుట్ల పట్టణంలోని మైనారిటీ వర్గ సమస్యల పరిష్కారానికి ఆయా వార్డుల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరానని, అదేవిధంగా కోరుట్ల పట్టణంలో ఉర్దూ గర్ నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులు విడుదల చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశానని చురకలు ప్రతినిధికి తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు అయోమయం

**-నమూనా ఇల్లు పిల్లర్లు లేకుండా నిర్మాణం**
**-అధికారుల నిర్లక్ష్యంతో లబ్దిదారుల అవస్థలు**

**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 1:** అధికారుల నిర్లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు అయోమానికి లోనై అవస్థలు పడుతున్న సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం సుమారు రెండు నెలల కింద చేపట్టారు. ఈ నిర్మాణం మొదటి దశలోనే నేటికి ఉంది. ఇందులో ఇంటి నిర్మాణం ఎలాంటి పిల్లర్లు లేకుండా నిర్మాణం చేస్తున్నారు. ఈ నమూనా ఇల్లు చూడడానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి లబ్దిదారులు రాగా పిల్లర్లతో నిర్మాణం చేపట్టాల లేక పిల్లర్లు లేకుండా నిర్మాణం చేపట్టాలనే అయోమయానికి లబ్దిదారులు లోనవుతున్నారు. అంతే కాకుండా నమూనా ఇంటి




నిర్మాణం సిమెంటు ఇటుకలతో చేయడంతో మట్టి ఇటుకతో చేయాలా లేక సిమెంట్ ఇటుకతో చేయాలనే అయోమయంలో ఉన్నారు. కాగా ఈ విషయమై ఇంచార్జి హౌసింగ్ ఏఈని వివరణ కోరగా తాను ఇటీవల బాధ్యతలు స్వీకరించనని తనకు ఎలాంటి సమాచారం లేదనండం గమనార్హం.

# మల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయం ఖాళీ...!

**-ఇష్టారాజ్యంగా కార్యాలయ పనివేళలు**
**-సమయపాలన పాటించని అధికారులు**

**చురకలు విలేకరి, మల్లాపూర్, జూలై 1 :** మల్లాపూర్ మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం కుర్చీలు ఖాళీగా కనిపించడంతో మండల ప్రజలు అవాక్కయ్యారు. కార్యాలయ సిబ్బంది, అధికారులు ఇష్టారాజ్యంగా



వస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం 10:48 నిమిషాలైన కార్యాలయంలో అధికారులు రాకపోవడం సమయానికి ముందే కార్యాలయం నుండి వెళ్లిపోవడం వారికి సంబంధిత అధికారి వత్తాసుపలుకుతున్నారని కార్యాలయంలోకి పనులకు వచ్చిన పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ పనివేళలు, సిబ్బంది సమయపాలన విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా ఇద్దరు సిబ్బంది లీవ్ లో ఉన్నారని, మరో ఇద్దరు సిబ్బంది ఆలస్యంగా వస్తామని తెలిపినట్లు వివరించారు. జిల్లా సంబంధిత అధికారులు మల్లాపూర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో అసలు ఎంత మంది సిబ్బందితో పాటు అధికారులు పనిచేస్తున్నారో తెలుసుకొని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోని మండలాభివృద్ధికి దోహదపడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇబ్రహింపట్నంలో వన మహోత్సవం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో మంగళవారం వనమహొత్సవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మండల ప్రత్యేక అదికారి డిఆర్ డిఎ పిడీ రఘువరన్ కస్తురి బా గురుకుల పాఠశాల లో మెక్కలను నాటీంచి వాటీ సంరక్షణ చర్యలు చెప్పటారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఎపిఓ కోమురయ్య, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, పాఠశాలఉపాధ్యాయులు, విధ్యర్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.పి.జె. అబ్దుల్ కలాం రోడ్డు వద్ద రోడ్డు బోర్డు పునరుద్ధరణకు వినతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై,01 :** ఈ చిరునివాసుల తరఫున మా వినమ్ర వినతిని తెలియజేస్తున్నాము. హాజీపురా 2వ వార్డులో ఉన్న "ఎ.పి.జె. అబ్దుల్ కలాం రోడ్డు" వద్ద ఉన్న రహదారి సూచిక బోర్డు నాలుగు నెలల క్రితం జరిగిన ఒక స్కూల్ బస్సు ప్రమాదం కారణంగా తీవ్రంగా దెబ్బతిని, ఇప్పటి వరకు పునరుద్ధరించబడలేదు. ఈ బోర్డు స్థానిక నివాసితులకు, విద్యార్థులకు వాహనదారులకు ప్రాథమిక దిశానిర్దేశం కోసం ఎంతో అవసరం. ఇది లేకపోవడం వలన సందేహాలు, దారిమరుపులు, ఇంకా అశాంతి పరిస్థితులు నెలకొంటున్నాయి కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్నీ ఈ బోర్డును తిరిగి స్థాపించేందుకు సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేసి, వీలైనంత త్వరగా పునరుద్ధరణ జరగజేయవలసిందిగా మనవి చేస్తున్నాము. మీ సహకారానికి మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమే. ధన్యవాదములతో, అబ్దుల్ వాసిద్, ఏఎంసి డైరెక్టర్, కోరుట్ల. అబ్దుల్ ముస్బిత్ ముజ్జు, హాజీపురా 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్.

# కోరుట్ల ఆర్టీసీ డిపోలో గ్యారేజ్ సిబ్బందికి "పవర్" శిక్షణ తరగతులు

**-డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహణ**



**చురకలు ప్రతినిధి కొరుట్ల, జూలై 01 :** ప్రస్తుత పోటీ యుగంలో వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడం అవసరమైన సమయంలో టీఎస్ఆర్టీసీ ఎం.డి. సజ్జనార్ ఆదేశాల మేరకు కోరుట్ల ఆర్టీసీ డిపోలో గ్యారేజ్ సిబ్బందికి "పవర్" శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించబడ్డాయి. ఈ శిక్షణ కార్యక్రమం డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఇందులో గ్యారేజ్ సిబ్బంది, గ్యారేజ్ సూపర్వైజర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో వాహనాల నిర్వహణ, యంత్రాల నిర్వహణ నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలు నూతన వాహన సాంకేతికతపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ షాదిక్ అలీ కూడా పాల్గొని సిబ్బందికి వివిధ అంశాలపై ప్రాముఖ్యతను వివరించారు. శిక్షణ తరగతుల ద్వారా సిబ్బందికి వృత్తిపరంగా మరింత నైపుణ్యం కలగజేయడమే లక్ష్యంగా ఉంచినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

# అన్నదాతల పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**చురకలు విలేఖరి వీణవంక జులై 01 :** దేశ స్థూల జాతీయ అభివృద్ధి సూచీకలో అగ్రభాగాన ఉన్న వ్యవసాయ రంగాన్ని విరివిగా ప్రోత్సహించి అన్న దాతల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ప్రపంచ వ్యవసాయ దినోత్సవ కార్యక్రమంలో అన్నదాతలకు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి



రామారావు శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయం అనేది వ్యాపారం కాదని అది జీవన విధానమన్నారు నేలను తల్లిగా భావించి రక్తాన్ని చెమటగా చిందించి పండించిన పంటను రైతన్న దైవంగా భావించి అందరి ఆకలి తీర్చే వరం లాంటి వ్యవసాయాన్ని గుర్తించి అన్నదాతల పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధవహించాలని పోలాడి రామారావు కోరారు.రైతుల పెట్టుబడి వ్యయం పెరిగి పోతున్న నేపథ్యంలో రైతులకు ఇప్పుడు న్న గిట్టు బాటు ధరను అన్ని పంటలకు మరింత గా ప్రభుత్వాలు పెంచాలని, ఎరువులకు,క్రిమి సంహారక మందులకు యంత్ర పరికరాలకు విరివిగా సబ్సిడీలు సకాలంలో అందించాలని, రైతులకు కల్తీలేని నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని, రైతులకు 25 లక్షల వైద్య ఆరోగ్య భీమా ఏర్పాటు చేయాలని, రైతులకు పంట సాగు సమయంలో ఎకరాల తో సంబంధం లేకుండా సాగు చేసిన అన్ని ఎకరాలకు ఎకరాకు 15 వేల చొప్పున పంట పెట్టుబడి సహా యాన్ని అన్నదాతలకు సకాలంలో అందించాలన్నారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించిన ఎన్ఆర్ఐ

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 01 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 9వ తరగతి విద్యార్థులు 4 గురు ఉత్తమ ఫలితాలు సాధించడంతో వారికి ఎల్లారెడ్డి పేటకు చెందిన ఎన్ఆర్ఐ బొమ్మకంటి సతీష్10 వేల రూపాయల నగదు ప్రోత్సాహం తన సోదరుడు బొమ్మకంటి వెంకన్న ద్వారా అందచేశారు.ఎల్లారెడ్డి పేట్ లోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 1988-89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన సతీష్ ఉన్నత విద్యను అమెరికా లో పూర్తి చేశాడు.గూగుల్



కంపనీ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తూ ప్రస్తుతం కాలిఫోర్నియాలో స్థిరపడ్డ ఎన్ఆర్ఐ బొమ్మ కంటి సతీష్ తన మాతృమూర్తి బొమ్మకంటి బాలలక్ష్మి స్మారకార్థం ఉన్నత పాఠశాలలోగత విద్యా సంవత్సరంలో 9వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పదివేల రూపాయల నగదు తో పాటు జ్ఞాపిక లను అందించి విద్యార్థులు నలుగురిని శాలువాలతో సన్మానించారు. ప్రతి విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ చూపే విద్యార్థులను ఇలాగే ప్రోత్సహిస్తూ నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు అందించడం జరుగుతుందని ఎన్ ఆర్ ఐ బొమ్మకంటి సతీష్ సోదరుడు బొమ్మకంటి వెంకన్నతెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర చారి, ఉపాధ్యాయులు దబ్బెడ హన్మండ్లు, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

**-10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది**

**-18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా...**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (సుల్తానాబాద్) జూలై 1 :** సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామంగాంధీనగర్‌లో మంగళ వారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు.33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు,మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి,శివారు గ్రామం గాంధీ నగర్,బొంతకుంటపల్లి,దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు,సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్,ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత



కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు.అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్ట డం జరుగుతుందన్నారు.తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుంద న్నారు.కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బషీర్, ఎంపీడీఓ దివ్య దర్శన్,జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రభుత్వ అధికారులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మరియు ,దానాయక్ దామోదర్ రావు,సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కల్లేపల్లి జానీ,జూపెల్లి తిరుమల్ రావు, పన్నాల రాములు,వేగోళం అబ్బాయి గౌడ్,సందీప్ రావు బ్రుమూరి వెంకట రమణారావు,భూచ్చి రెడ్డి, కొమురయ్య ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గణేష్‌కు సన్మానం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 01 :**

ఎల్లారెడ్డి పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దాసరి గణేష్ ను రాచర్ల గొల్లపెల్లి గ్రామ ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో శాలువ లతో ఘనంగా సన్మానించింది.సంఘ సభ్యులు మాట్లాడుతూ మండల స్థాయి ప్రజా ప్రతినిధిగా ఎదిగిన గణేష్ భవిష్యత్తులో మరింత ఏదగాలని వారు ఆశాభవం వ్యక్తం చేశారు.



## బోయినపల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 01 :** డాక్టర్స్ డే సందర్భంగా ఎల్లారెడ్డిపేట కు చెందిన అశ్విని ఆసుపత్రి మరియు ఐఎంఏఆధ్వర్యంలో బోయినపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో అశ్విని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి.అభినయ్‌తో పాటు హాస్పిటల్ వైద్య బృందం పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపు అనంతరం డాక్టర్స్ డే ను పురస్కరించుకొని అశ్విని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.అభినయ్ ను పలువురు డాక్టర్లు శాలువాతో సత్కరించారు.

## జర్నలిస్ట్ సాంబయ్య గౌడ్‌ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జూలై 01 :** కాజీపేట మనం దినపత్రిక విలేఖరి గౌని సాంబయ్య గౌడ్ ను టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజుగౌడ్,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు దామెర రాజేందర్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి దామర వెంకటేష్, ఆంధ్రప్రభ కాజీపేట విలేకరి శ్యామ్ మంగళవారం ఆయన గృహంలో పరామర్శించారు.ఇటీవల మహబూబాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడి ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబయ్య గౌడ్ త్వరగా కోలుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ ఆశా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కాలంలో వరుసగా మరణిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందించేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎంపీ నిధులతో బోర్ బావి త్రవ్వకం ప్రారంభం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 01 :** ఎల్లారెడ్డి పేట మండలంలోని పదిర గ్రామంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి ,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన ఎంపీ నిధులతోరజక సంఘం మండేలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో నూతన బోరు బావి త్రవ్వకాన్ని ఎల్లారెడ్డి పేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ప్రారంభించారు. మదేలేశ్వర స్వామి ఆలయనిర్మాణంనకు అవసరమయిన నీటి కొరకు బోర్ బావి త్రవ్వించుకొనుటకు అవసరమయిన నిధులుఎంపీ ల్యాడ్స్ ద్వారా నిధులు మం జూరు చేయాలని గ్రామ రజక సంఘం సబ్యులు కోరడంతో వారి వినతి తో బోర్ బావి త్రవ్వకానికి అవసరమయిన నిధులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేసినట్లు మండల బీజేపీ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలోబీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల పరశు రాములు,బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి,బీజేపీ మండల కార్యదర్శి లహరి శ్రీకాంత్ రెడ్డి, రజక సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారు

## -మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు



**చురకలు విలేకరి, రాయికల్, జూలై1 :** తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ సురేందర్, డాక్టర్ అనిల్,డాక్టర్ సృజన, డాక్టర్ ఉదయ్ కుమార్,ఫిజియోథెరపిస్ట్ బెక్కం తిరుపతి,ఆర్.ఎం.పి మంద లోజు శ్రీనివాస్‌లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను, చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల,మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి రెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి, మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటిపెల్లి రామ్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొమ్ముల ఆదిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్,కటుకం కళ్యాణ్,నిమ్మల వెంకట్ రెడ్డి,కట్ల నర్సయ్య,కనపర్తి శ్రీనివాస్,జిల్లాల సూర్యం,మోర రామ్మూర్తి,బాలే నిఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవాణి విద్యాలయంలో డాక్టర్స్ డే



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 1 :** ధర్మపురి పట్టణంలోని శ్రీవాణి విద్యాలయం మంగళవారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులైన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వైద్యుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ధర్మపురి కి చెందిన వైద్యులు డాక్టర్ పెండ్యాల మనస్విని, డాక్టర్ ధ్యావల్ల ప్రణవ్ లు వైద్య వృత్తిపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సంగనభట్ల సంతోషి, డైరెక్టర్స్ సంగనభట్ల దినేష్, తోట శంకర్, ఉపాధ్యాయులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన ఏజిపి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 1 :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి బాధ్యతలు స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంగళవారం సందర్భంగా ధర్మపురి జూనియర్ సివిల్ కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా శాలువా కప్పి,పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు.

## పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అప్పగింత




**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 1 :** ధర్మపురి పట్టణానికి చెందిన కటకం భూమయ్య సెల్ ఫోన్ గత నెల 8వ తేదీన ఫోన్ పోగొట్టుకోని అదే రోజున పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చాడు. స్పందించిన ధర్మపురి పోలీసులు సిబ్బంది వెంటనే తన వివరాలను సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి తద్వారా ఫోన్ రికవరీ చేసి మంగళవారం కట్కం భూమయ్య కు ఫోన్ ను హెడ్ కానిస్టేబుల్ పులి రవి కుమార్, వెంకటయ్యలు అప్పగించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 1 :** ధర్మపురి పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి లయన్స్ క్లబ్ ఏర్పడి10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమాన్ విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ పతాక ఆవిష్కరణ చేసారు. అదేవిధంగా పోస్టల్ వర్కర్స్ డే ను పురస్కరించుకొని ధర్మపురి పోస్ట్ ఆఫీస్ నందు ధర్మపురి పోస్ట్ మాస్టర్ మరియు సిబ్బందిని సన్మానించారు. వైద్యుల దినోత్సవం స్సందర్భంగా ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను శాలువలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకమైన సేవలు లభిస్తున్నాయని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా తమ సేవలను గుర్తించి తమను సన్మానించినందుకు ధర్మపురి లయన్స్ క్లబ్ కి ధన్యవాదాలు తెలిపారు. అకౌంట్స్ డే సందర్బంగా సీఏలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జారావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్ డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ జక్కు రవీందర్, ఇందారపు రామకృష్ణ, భీమనాతి అశోక్, సాయిని సత్యనారాయణ లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్బిఐ ఆవిర్భావ వేడుకలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 1 :**

మెట్ పల్లి పట్టణంలోని ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ వ్యవసాయ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు 70వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం బ్యాంకు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్ ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు 70 సంవత్సరాలుగా ప్రజలకు, రైతులకు బ్యాంకు లావాదేవీలలో తమ సిబ్బంది సహకరిస్తున్నారని, ప్రజలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడిబిను ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిబి బ్యాంక్ మేనేజర్ ఏ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ భోగ కిరణ్ కుమార్, క్యాషియర్ మనోజ్, సాయికిరణ్ గోపి కిరణ్, ప్రవీణ్ బ్యాంకు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### -జగిత్యాల ఎస్ఇ సుదర్శనం



**చురకలు ప్రతినిధి జగిత్యాల, జూలై 1:** సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. మంగళవారం జిల్లా విద్యుత్ ఎస్ఇ సుదర్శనం విద్యుత్ కార్మిక సంఘం టీఆర్వీకెఎస్ యూనియన్ కలిసింది. వివిధ కార్మికుల సమస్యలపై ఎస్ఇ చర్చించి సానుకూలంగా స్పందించారు. సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేణు, జిల్లా కార్యదర్శి రాజావీరు,జిల్లాలోని జగిత్యాల, మెట్ పల్లి డివిజన్ల అధ్యక్ష,కార్యదర్శులు సతీష్,మధు,దేవరాజు, శ్రీధర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు సతీష్,కార్యదర్శి చంద్రశేఖర్,విద్యుత్‌కార్మికులు పాల్గొన్నారు.

## కోరుట్ల త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 01 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా సోమవారం రోజున అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించారు. డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు భక్తులు వచ్చి తమ కోర్కెలు తీర్చాలని కోరుకున్న భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకున్నారు. కోరుట్ల పట్టణంలో పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి గత పరిశుభ్రత తప్పనిసరి

### -ఇబ్రహింపట్నం డాక్టర్ మౌనిక



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (01) :** విద్యర్దులు వ్యక్తి గత పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహింపట్నం డాక్టర్ మౌనిక అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యం విధ్యర్దులకు ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించారు. విధ్యర్దుల బరువు,ఎత్తు లను పరిశీలించి అవసరం ఉన్న వారికి రక్త పరిక్షలు,మందులు పంపిణీ చేశారు. అనంతరం విధ్యర్దుల కు పౌష్టికాహారం, వ్యక్తి గత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. డాక్టర్ పవన్,ప్రదానోపాధ్యాయులు రాజన్న,ఎఎన్ ఎం మాదవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 1:** మెట్ పల్లి పట్టణంలో ఇంద్ర ప్రియదర్శిని కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు 25 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను, ఇతర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్, రాంప్రసాద్, చింటూ, రవితేజ ,సాయి ప్రశాంత్,సునీల్,పాల్గొన్నారు.

# వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే

**-మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 1 :** వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని,ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్.ఎం.పి., పి.ఎం.పి.శాఖ ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర, మెడికల్ కాలేజీ,ఐ.ఎం.ఎ.అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఆర్.ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారిలు ఘనంగా సన్మానించారు.మాతా శిశు సూపరెండేంట్ సుమన్ మోహన్ రావు, ఆర్.ఎం.వో.లు డాక్టర్లు గీతిక,శ్రీపతి,విజయా రెడ్డి,నరేష్, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్,ప్రొఫెసర్లు రఘు,ప్రవీణ్,అర్చన, శిల్ప ,ప్రదీప్, స్రవంతి,సింధూజలను, ఐ.ఎం.ఏ.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.హేమంత్,ప్రధాన కార్యదర్శి ఎశ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ట్రెజరర్ సుధీర్,దంత వైద్యుడు డాక్టర్ హరి విక్రమ్ లను శాలువాలతో, విశిష్ట సేవా పురస్కారాల్తో సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని, తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం హర్షణీయమన్నారు. మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ,ఐఎం.ఎ.ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు.జగిత్యాల జిల్లా మెడికల్.హబ్‌గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు,60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి. అధ్యక్షుడు జి.రాజ్ గోపాల్‌చారి,సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్తకార్యదర్శి దిండిగాల విఠల్,మాతా శిశు కేంద్ర, డాక్టర్లు, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు,నర్సింగ్ సిబ్బంది,వైద్య సిబ్బంది,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 1 :** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, పోస్టల్ వర్కర్స్ డే, చార్టెర్డ్ అకౌంటెంట్స్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వృత్తులలో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులను క్లబ్ తరఫున సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్లు ఆరోగ్య పరిరక్షకులు, పోస్టల్ ఉద్యోగులు ప్రజల మధ్య అనుసంధాన కర్తలు,చార్టెర్డ్ అకౌంటెంట్లు ఆర్థిక వ్యవస్థను నైతికంగా ముందుకు తీసుకెళ్ళేవారు.వీరందరి సేవల వల్ల సమాజం ముందుకు సాగుతుంది.వీరిని సత్కరించడం మాకు గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమ ముగింపులో క్లబ్ సభ్యులంతా సేవా కార్యక్రమాల్లో మరింతగా పాల్గొనేలా తాము కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి, కార్యదర్శి లయన్ ఎలేటి లక్ష్మారెడ్డి, ఖజానాదారు లయన్ నల్ల గంగాధర్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గుంటుక సురేష్, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, ఉష కిరణ్, పోతని ప్రవీణ్, మంచాల జగన్, కుందారపు మహేంద్ర, నరేందర్, జలపతి రెడ్డి, గుణాకర్ రెడ్డి, పడాల నారాయణ గౌడ్, రవీందర్,ఎల్ఎఫ్ఎస్ సత్యనారాయణ, చౌకి రమేష్, వనపర్తి చంద్రం,కృష్ణ, నాగ భూషణ్, సీనియర్ డాక్టర్ అనూప్ రావు,ఐఎంఏ ప్రెసిడెంట్ రేగొండ రాజేష్,కట్కం జగదీశ్వర్, గంద్ర అన్వేష్, ముక్క ఇంద్రనీల్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**-షీ టీం ఎస్ఐ లావణ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 1 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్, రాఘవాపూర్, బసంత్నగర్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీటీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు హెడ్ మాస్టర్ హనుమంతు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ది పల్లె ప్రత్యేక అధికారిగా ఇల్లందుల విజయ్ కుమార్




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 1 :** కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామ ప్రత్యేకాధికారిగా ఇల్లందుల విజయ్ కుమార్ ను నియమస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఇక్కడ పని చేసిన పి.ఆర్ ఏఈ రాధ బదిలీపై వెళ్లగా జిల్లా పాలనాధికారి పెద్దపల్లి ఆదేశాల మేరకు కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా కమాన్ పూర్ మండల విద్యాధి అధికారి ఇల్లందుల విజయ్ కుమార్ బాధ్యత లు మంగళవారం స్వీకరించడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ ను గ్రామ కార్యదర్శి అమల సిబ్బంది రమేష్ తదితరులు సన్మానించారు.

## ప్రకృతి వనాలను కాపాడాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 1 :** మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో వనమహోత్సవ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిఆర్డిఓ రఘువరన్ మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ మేరకు సంపద వనాలను పరిశీలించి మొక్కలను ఎప్పటికపుడు సంరక్షించాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వర్,ఏపిఓ తిరుపతి,కార్యదర్శి ప్రశాంత్,ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామ ప్రజలు మరియు ఉపాధి కూలీలు ఉన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 1 :** గొల్లపల్లి మండలం మల్లన్నపెట్ గ్రామానికి చెందిన యువ నాయకుడు అవారి చందు పుట్టినరోజు సంధర్భంగా మల్లన్నపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే డీక్షనరీలు ,వాటర్ బాటిల్స్ అందించారు.ఈ సంధర్భంగా అవారి చందు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరుపుకోవడం,పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే నిఘంటువులు, నీళ్ల బాటిల్స్ అందించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమా సత్యం, బండి విజయ్,నస్పూరి రాజన్న,గర్వందా వెంకన్న, బండారి శ్రీనివాస్,గాదం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైద్యుల దినోత్సవం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 1 :** అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల్ రూరల్ ఆర్ఎంపి పి.ఎం.పి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ ప్రముఖ ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్ ఐఎంఏ మెట్పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ను ఘనంగా సన్మానించారు. డాక్టర్ రవి, డాక్టర్ నిర్మల్ రెడ్డి తదితర డాక్టర్లను ఆర్ఎంపి పి.ఎం.పి మెట్టుపల్లి రూరల్ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగి రాజ మల్లయ్య,మండల అధ్యక్షుడు బండి శంకర్, ప్రధాన కార్యదర్శి జోగా నరసయ్య, ఇల్లెందుల సత్యనారాయణ, సదానందం,పరశురాం,సామల గంగాధర్, మొగిలయ్య,మహేష్ గంగుల ఉపేంద్ర పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ కొనడంతో వ్యక్తికి గాయాలు

**చురకలు విలేఖరి నువ్వే వీణవంక జులై 01 :** వీణవంక మండల పరిధి లోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నివసిస్తున్న నందిపేట కొమురయ్య తన యొక్క పొలం పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ పై అటుగా వెళుతున్న రాధారపు అనిల్ సైకిల్ పై వస్తున్న కొమురయ్యను ఢీకొనడంతో గాయాలు పాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని కొమురయ్యను 108 లో హాస్పిటల్ కి తరలించారు.ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ తిరుపతి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 1 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో మంగళవారం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగరంలోని ప్రమాదాలు జరిగే చోట్లను, జిల్లా యంత్రాంగం తరఫున తీసుకోవాల్సిన చర్యలను గురించి పోలీస్ కమిషనర్ పిపిటి ద్వారా వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు శాఖ సూచించిన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లల్లో నివారణ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల కొత్తగా యూ టర్న్ ఏర్పాటు చేయాలన్నారు.తరచూ ప్రమాదాలు జరుగుతున్న చోట్ల యూటర్న్ మూసివేయాలని సూచించారు. సూచిక బోర్డులను పెంచి వాహనదారులకు మార్గదర్శకాలు సూచించాలన్నారు. వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అత్యాధునిక కెమెరాల సహాయంతో ట్రాఫిక్ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నిబంధనలు పాటించని వాహనాలను ఈ కెమెరాలు ఆటోమేటిక్ గుర్తిస్తాయని, వాహనదారులపై ట్రాఫిక్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్టీఓ మెంబర్ పడాల రాహుల్, ఏసీపీలు సిబలు పాల్గొన్నారు.

# పాఠశాల భవన పనులను పూర్తి చేయాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి, జూలై 1 :** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థలో ఉన్నందున ఉన్నత పాఠశాల భవన కూల్చివేత పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులకు తాత్కాలికంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అకామిడేషన్ ఏర్పాట్లను చేశామని విద్యార్థులకు 15 రోజులలో గాను తాత్కాలికంగా భవన పనులు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వీరి వెంట ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్,ఎమ్మార్వో శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నగర ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

**-మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలి**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 01 :** కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్ , దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో ముందుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.నగరాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని, రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా మార్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. మంగళవారం కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌ని మున్సిపల్ కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేందర్‌రావ్ వెంట మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు,ముఖ్య నేతలు ఉన్నారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు శాలువాతో కమిషనర్‌ను సన్మానించారు.అనంతరం కరీంనగర్లో అభివృద్ధి పనులు.. పెండింగ్లో ఉన్న పనులు, తాగునీటి సరఫరా, డంపింగ్ యార్డ్ సమస్య, శానిటేషన్, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించిన సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌తో రాజేందర్ రావు మాట్లాడారు.వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,రహదారులు, మురికి కాలువల్లో నీరు నిలవకుండా చూడాలని రాజేందర్‌రావు సూచించారు. నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు . 24 గంటల పాటు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. కరీంనగర్ కు రాష్ట్రంలోనే ఒక మంచి పేరు ఉందని,అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేస్తేనే మరింత గుర్తింపు వస్తుందన్నారు.కరీంనగర్ నగర అభివృద్ధికి కావాల్సిన నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య వల్ల ప్రజలు నిరంతరం ఇబ్బందులు పడుతున్నారని,అధికారులు దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని, దీనిపై కూడా ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తయ్యేలా చూడాలని,పనులు



నాణ్యతవంతంగా చేపట్టాలని రాజేందర్ రావు మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని పనులు మధ్యలో ఆగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. కరీంనగర్ చరిత్రలోనే నగరాన్ని కనీవినీ ఎరగని రీతిలో ప్రగతి పథంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు చెప్పారు. నగర సమస్యలు పెండింగ్ పనులు, అభివృద్ధి పనులపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. వెలిచాల రాజేందర్ రావు సూచించిన అంశాలపై మున్సిపల్ అధికారులకు తగిన సూచన సలహాలు అందిస్తానని పేర్కొన్నారు. నగర ప్రజల ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని,ఎక్కడ ఇబ్బందులున్న నాయకులు తమ దృష్టికి తీసుకురావచ్చని కమిషనర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసన్న వైద్యులు అంజన్ కుమార్, చాడగొండ బుచ్చిరెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, సరిళ్ల ప్రసాద్, ఆర్ష మల్లేశం, భూమా గౌడ్ పిట్టల శ్రీనివాస్ మడుపు మోహన్ టేలా భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ కమిషనర్‌కు ఘన సన్మానం**

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాంను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించి అత్యుత్తమంగా సేవలు అందిస్తున్నందుకు సిపిని రాజేందర్ రావు అభినందించారు.భూకబ్జాలతో పాటు ఇతర నేరాలకు సంబంధించి మరింత ఉక్కుపాదం మోపాలని సిపిని కోరారు. భూ కబ్జాలు చేయాలంటేనే నిందితుల్లో వణుకు పుట్టేలా పోలీసులు పకడ్బందీగా వ్యవహరించాలని పేర్కొన్నారు.వివిధ అంశాలపై రాజేందర్ రావు సిపితో చర్చించారు.

## యువత, విద్యార్థులు
# డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

**-విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 1 :** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని, విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్,ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు.రానున్న రోజుల్లో మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణకు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. డ్రగ్ టెస్ట్ కిట్ల ద్వారా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని, అవసరమైతే డాగ్ స్క్వాడ్ వినియోగిస్తామని అన్నారు.జిల్లాలో ఈ ఏడాది 13 కేసులు నమోదు చేశామని 13.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.విద్యార్థులు పెడదోవ పెట్టకుండా చూడాలని బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైన ఎంతగానో ఉందన్నారు.

**బాలలను తల్లిదండ్రుల చెంతకు చేర్చండి**

బాల బాలికలను పని నుండి విముక్తి కల్పించి తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా అన్ని పని ప్రదేశాలలో బాల బాలికలను గుర్తించాలని, వారికి పని నుండి విముక్తి కల్పించాలని అన్నారు. జిల్లాలోని చిన్న పరిశ్రమలు, హొటళ్ళు, ఇటుక బట్టీలు, క్వారీలు తదితర ప్రదేశాల్లో శిశు సంక్షేమ, కార్మిక శాఖ అధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో నిరంతరం తనిఖీలు చేయాలని అన్నారు.ముఖ్యంగా గృహ కార్మికులుగా పిల్లలను నియమించుకుంటున్నారని,నివాస ప్రాంతాల్లోనూ,అపార్ట్మెంట్లలోనూ తనిఖీలు చేపట్టాలని అన్నారు. పని నుండి విముక్తి కల్పించిన పిల్లలను వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని, గతంలో పని నుండి విముక్తి కల్పించిన పిల్లలు ప్రస్తుతం ఎటువంటి స్థితిలో ఉన్నారో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు లేని బాలబాలికలను ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తిస్తే వారిని జిల్లా బాలల పరిరక్షణ కమిటీ వద్ద ప్రవేశపెట్టి ప్రభుత్వ బాలల పరిరక్షణ కేంద్రాల్లో చేర్చాలని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇన్చార్జి డి.డబ్ల్యు.ఓ సబిత, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డీఈఓ మొండయ్య, డిసిపిఒ పర్వీన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్, కొంపల్లి ,అన్ని హాస్పిటల్‌లో డాక్టర్స్ డే వేడుకలు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల జూలై 01 :** డాక్టర్స్ డే సందర్భంగా కొంపల్లిలోని అన్ని హాస్పిటల్‌లో వైద్యులకు ఘనంగా సన్మానం జరుగింది. కేవలం కేక్ కట్టింగ్ కార్యక్రమమే కాకుండా, ఇది వైద్యుల నిస్వార్థ సేవకు, మానవత్వానికి,వారి బంధానికి ప్రతీకగా నిలిచింది.ప్రతి ప్రాణం విలువను తెలిసిన వైద్యులు సేవే ధర్మంగా భావించి, ఎన్నో ప్రాణాలకు ఆశనిచ్చారు. వారి చేతుల్లో స్పష్టత, మాటల్లో ఓదార్పు, చూపుల్లో ఆశ కనిపిస్తాయి.వారు చూపుతున్న మానవత్వం, అందిస్తున్న ఆత్మీయతలు వర్ణనాతీతం.ఈ సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు సీనియర్ డాక్టర్ చిట్నేని రఘు, ప్రముఖ సీనియర్ వైద్యురాలు డాక్టర్ హేమరెడ్డిమాట్లాడుతూ ఇలాంటి త్యాగం,అంకితభావం చూపుతున్న అన్ని స్థాయిల వైద్యులకు ఈ డాక్టర్స్ డే సందర్భంగా శిరసు వంచి నమస్కరిస్తున్నాం. వైద్యుల సేవలు సమాజానికి వెలుగుల పరిమళం పంచుతున్నాయి. ఈ సేవలు నిరంతరం కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. వైద్య సేవలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.